Bhimalapuram.co.in

# ఆంగ్లలిపితో తెలుగు లో వ్రాయుట

Contents


1 ఆంగ్లలిపితో తెలుగు లో వ్రాయుట 1

2 లేఖిని తో గద్య వ్యాసములు కల్పించుట: 2

3 స్వేచ్ఛ వారి పరికరముతో గద్య వ్యాసము కల్పించుట: 2

4 ILC తో తెలుగు వ్యాసము కల్పించుట: 2

5 Unicode-Indic perl తో తెలుగు వ్యాసము కల్పించుట: 2

6 xhtml -html రూపమున సంపుటములు కల్పించుట: 3

7 texlive తో pdf రూపమున సంపుటములు/గ్రంధములు తయారు చేయుట: 3

8 తెలుగు లో వున్న వ్యాసమును ఆంగ్ల లిపిలో [- systemలో తెలుగు లిపి/ఖతులు లేక పోయిన] - చదువుట: 3

9 ఇతర విభాగములు 3


## ఆంగ్లలిపితో తెలుగు లో వ్రాయుట

ఆంగ్లము తెలుగు

ఆంగ్లమున ఉపయోగింపబడు వనరులు చాల వరకు -తెలుగు భాషకు - తెలుగు భాషలో - ఉపయోగింప వచ్చును. తెలుగు భాషకై ప్రత్యేకముగ వనరులు తయారు చేయ బడినవి.

ఆంగ్ల qwerty-Key Boardతో గద్య ,xhtml,pdf రూపమున వ్యాసములుfiles కల్పింప వచ్చును. లేఖిని , స్వేచ్ఛ ,ILCవారు రూపొందించిన పరికరములతో లేక texlive, perlలతో తెలుగున వ్యాసములు కల్పింప వచ్చును..

ఈ పరికరముల్లనియు GNU GPL version 2 నిబంధనల ననుసరించిదిగుమతికి/పంపిణికి- వాడకమునకు ఇవ్వబడు చున్నవి.

మీ వ్యవస్థ[operating system] లో తెలుగు భాషన రచనలు/కార్యక్రమములు చేసు కొనుటకు తెలుగు ఖతులను అమర్చుకొనుట అవసరము. ఉచితముగ దిగుమతికి లభించు తెలుగు ఖతుల వివరములు, రూపముల వివరణలు ఈ వ్యాసమున ఇవ్వ బడినవి.

## లేఖిని తో గద్య వ్యాసములు కల్పించుట:

1. ఈ ప్రక్రియ కు అవసరమైన html file ను ఇక్కడనుండి తెరిచి,

2 కావలసిన విషయములను మొద టి పెట్టెలో ఆంగ్ల Key Board తో RTS పద్ధతి నవలంభించి వ్రాయ[type] వలెను.

3. దీని ప్రతి బింబముగ, సమానమైన తెలుగు నకలు రెండవ పెట్టెలో వచ్చును. ఈ తెలుగు గద్యమును
కావలసిన స్థలమున అతికించి ,దానికి ఒక పెరుతో బదిలపరచుకొనవలెను.

4.ఈ సదుపాయము సాస్వతముగ కావలెననిన ఈసంపుటమును దిగుమతి చేసుకొని, మీ వ్యవస్థ[operating system]లో అమర్చుకొన గలరు.

## స్వేచ్ఛ వారి పరికరముతో గద్య వ్యాసము కల్పించుట:

1.దీనికి అవసరమైన teltrans.htmlను ఇక్కడనుండి తెరవలెను.

2. మీకు కావలసిన విషములను ఆంగ్ల Key Board లో RTS విధానముననుసరించి కనపడు పెట్టెలో type చేయ వలెను. సూచిక లోని మూల గతి [default option] ఆంగ్ల భాష అక్షరములను , అంతర్జాతియ సంఖ్యలను ముద్రించును. కనుక Telugu RTS గ మార్చుకొన వలెను. ఇతర మార్పిడి పద్ధతులు
కొన్ని వున్నవి. మా అభిప్రాయమున అవి RTS కంటే కష్టమైనవి. కనుక వాటి గురించి ప్రస్థావించుట లేదు.

3. ముద్రింప పడిన వ్యాసమును, కావసిన స్థలమున అతికించుకొని, తగిన పెరుతో బదిల పరచుకొన గలరు.
ఈ సదుపాయము సాస్వతముగ కావసినచో ఈ సంపుటమును దిగిమతి చేసికొని మీ వ్యవస్థ[operating system]లో అమర్చుకొన గలరు.

## ILC తో తెలుగు వ్యాసము కల్పించుట:

1. ilcindex.html నుఇక్కడనుండి తెర వలెను.

2. కనిపించు భాషలలో తెలుగును ఎన్నుకొన వలెను. 3. ఆంగ్ల Key Board తో RTS పద్ధతి ననుసరించి వ్రాసిన [type] ఆంగ్ల రూపము ఎడమ పెట్టెలోను, తెలుగు రూపము కుడి వైపున్న పెట్టెలోను కనిపించును. ఈ తెలుగు వ్యాసమును కావలసిన స్థలమున నకలు చేసికొని, తగిన పేరుతో బదిలపర్చుకొన వలెను.

ఈ సదుపాయము సాస్వతముగ లేక సంస్కృతము, తెలుగు తప్ప ఇతర భారతీయ భాషలకు ను కావసినచో, ఈ పరికరమును ఇక్కడనుండి దిగుమతి చేసికొని, అమర్చుకొన గలరు.

## Unicode-Indic perl తో తెలుగు వ్యాసము కల్పించుట:

1. perl వనరులు మీ వ్యవస్థ[Operating system] లో వున్నవా యని - "perl -v" అదేశమిచ్చి తెలిసికొన వలెను. perl లేదంటే - www.cpan.org నుండి, దిగుమతి చేసి, వారి సూచనల ననుస్రించి అమర్చుకొనగలరు. తరువాత ఇక్కడ ఇవ్వబడిన సూచనలననుసరించి, ఈ పరికరము[Unicode-Indic transliterator]ను అమర్చుకొన వలెను. తరువాత ఇక్కడ ఇవ్వబడిన సూచనలననుసరించితెలుగులో వ్యాసముtext files తయారు చేసు కొన గలరు.

## xhtml -html రూపమున సంపుటములు కల్పించుట:

1. పైన సూచించినట్లుగ -లేఖిని,స్వేచ్ఛా,ILC, Unicode-Indic perl పద్ధతులలో -ఒక పద్ధతి ననుసరించి గద్యము text కల్పించు కొన వలెను.

2. geditor లేక vi ను తెరిచి, తయారించిన తెలుగు వ్యాసమును అతికించ వలెను. html - xhtml చిహ్నములు అవసరమైనట్లుగ అమర్చి, ఈ సంపుటమును తగిన పేరుతో- పేరు అంతమున ".html" అను చిహ్నముతో బదిల పరచ వలెను. html -xhtml తయరికి ఈగ్రంధమును , ఈగ్రంధమును చదవ గలరు. చిహ్నములన్ని యు non-capital letters లతో అమర్చ వలె ను.

## texlive తో pdf రూపమున సంపుటములు/గ్రంధములు తయారు చేయుట:

1. texlive పరికరమును www.ctan.org నుండి దిగుమతి చేసుకొని, అమర్చుకొనవలెను..
2. ఈ వ్యాసములోని సూచనల ననుసరించి pdf రూపమున వ్యాసము/గ్రంధము కల్పించుకొన గలరు.

## తెలుగు లో వున్న వ్యాసమును ఆంగ్ల లిపిలో [- systemలో తెలుగు లిపి/ఖతులు లేక పోయిన] - చదువుట:

ఈ పరికరమును తెరిచి చదవ వలసిన వ్యాసమును - విషయమును మొదటి పెట్టెలో అతికించి "space bar" లేక "enter" ను నొక్కిన చో రెండవ పెట్టెలో ఆంగ్ల లిపిలో [RTS] పద్ధతిలో కనిపించును.

ఈ ప్రయోగము యొక్క ఉపయోగము:

1.విదేశమున/ఇతర రాష్ట్రములలో పెరిగి/విద్య అభ్యసించుట - లేక ఇతర కారణముల వలన తెలుగు వ్రాయలెని/చదవలేని వారు తెలుగు లోని ఉత్తరములు/పత్రములను చదవ గలరు.

2.వ్యవస్థలో తెలుగు అమర్చుకోలేనప్పుడు - ఈ పరికరము తో తెలుగులోని పత్రములను చదవ గలరు.

ఈ రంగమున లేఖిని,స్వెచ్ఛ,cpan,ctan వంటి సంస్థల శ్రేష్ఠమైన కృషికి మా కృతజ్ఞతలు సమర్పించుచున్నాము.

## ఇతర విభాగములు

పరిచయము తెలుగు ఆంగ్లము తెలుగు లిపి లేదు

స్తోత్రములు తెలుగు ఆంగ్లము తెలుగు లిపి లేదు

కీర్తనలు తెలుగు ఆంగ్లము తెలుగు లిపి లేదు

మరిచినవంటకములు తెలుగు ఆంగ్లము తెలుగు లిపి లేదు

దొరకని పుస్తకములు తెలుగు ఆంగ్లము తెలుగు లిపి లేదు

సామెతలు తెలుగు ఆంగ్లము తెలుగు లిపి లేదు

జానపదకళలు తెలుగు ఆంగ్లము తెలుగు లిపి లేదు

క్షేత్రములు తెలుగు ఆంగ్లము తెలుగు లిపి లేదు

ఉచిత స్వేచ్ఛ పరికరములు తెలుగు ఆంగ్లము తెలుగు లిపి లేదు

శ్రవణానందము తెలుగు  ఆంగ్లము తెలుగు లిపి లేదు

ఆంగ్లముతో తెలుగు లిపి తెలుగు ఆంగ్లము తెలుగు లిపి లేదు